

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం
కుమ్మరికుంట్లలో కానిస్టేబుల్ కాళ్లు మొక్కుతున్న రైతు, కాంగ్రెస్ కార్యకర్త యాకూబ్

# ధాన్యం కాంటా పెట్టరా?

- ఇప్పటికే 45 రోజులు దాటింది
- వర్షానికి తడిసి మొలకలొస్తున్నయి
- మహబూబాబాద్ జిల్లా కుమ్మరికుంట్లలో వడ్ల బస్తాలతో రైతుల ఆందోళన
- పోలీసు కాళ్లు పట్టుకున్న కాంగ్రెస్ కార్యకర్త

దంతాలపల్లి, మే 28: నెలన్నర దాటినా ధాన్యం కాంటా పెట్టడం లేదంటూ రైతులు ఆందోళనకు దిగారు. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల వద్ద సూర్యాపేట-దంతాలపల్లి రోడ్డుపై మొలకెత్తిన వడ్ల బస్తాలతో రైతులు బుధవారం బైఠాయించారు. ధాన్యాన్ని కాంటా పెట్టకుండా నిర్వాహకులు నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. తడిసిన ధాన్యం, మొలకెత్తిన బస్తాలను అధికారులు తక్షణమే మిల్లులకు తరలించి తరుగు లేకుండా దిగుమతి చేసుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాకాలం వచ్చినా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయడం లేదని మండిపడ్డారు.

**మా గోడు ఎవరూ పట్టించకుంటలేరు..**

రాస్తారోకో చేస్తున్న రైతులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా తమను అడ్డుకోవద్దంటూ కాంగ్రెస్ కార్యకర్త అయిన రైతు యాకూబ్ కానిస్టేబుల్ కాళ్లు పట్టుకున్నాడు. తమ గోడును ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదని వాపోయాడు. మళ్లీ వ్యవసాయ పనులు మొదలైనప్పటికీ తమ ధాన్యం కాంటా కాలేదని ఆవేదన వ్యక్తంచేశాడు. కాంటాలు పెట్టిన బస్తాలను ఎందుకు మిల్లులకు తరలించడంలేదని ప్రశ్నించారు. ఆందోళన వద్దకు పీఏసీఎస్ సీవో వెంకన్న వచ్చి రైతులకు నచ్చచెప్పడంతో ఆందోళన విరమించారు.



మహబూబాబాద్ జిల్లా కుమ్మరికుంట్ల వద్ద రోడ్డుపై మొలకెత్తిన ధాన్యం బస్తాలతో రైతుల ఆందోళన



**కాళ్లు మొక్కుతా బాంచెన్** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేటలో ధాన్యం కాంటా పెట్టాలని తహసీల్దార్ రమేశ్‌బాబు కాళ్లు మొక్కుతున్న మహిళా రైతులు భూక్యా ఈరి, గోరి

# మా వడ్లు కొనండి!

## తడిసిన వడ్లను చూపిస్తూ తహసీల్దార్ కాళ్లపై పడి విలపించిన మహిళా రైతులు

మహబూబాబాద్, మే 28(నమస్తే తెలంగాణ): 'కాళ్లు మొక్కుతా బాంచెన్.. మా వడ్లను కొనండి' అంటూ మహిళా రైతులు తహసీల్దార్ కాళ్లపై పడి విలపించిన ఘటన మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కేంద్రంలో చోటుచేసుకున్నది. మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ధాన్యం తడిసి మొలకెత్తింది. బుధవారం ఉదయం తిరుమల తండాకు చెందిన మహిళా రైతులు భూక్యా ఈరి, గోరి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రానికి చేరుకొని తడిసిన ధాన్యాన్ని చూసి బోరున విలపించారు. తాము కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చి 43 రోజులైనా ఎందుకు కొనుగోలు చేయలేదని సిబ్బందితో గొడవకుదిగారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ రమేశ్‌బాబు కొనుగోలు కేంద్రానికి చేరుకున్నారు. కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు కాంటాలు పెట్టడం లేదని రైతులు తహసీల్దార్‌కు ఫిర్యాదుచేశారు. ధాన్యం రాశుల వద్దకు తీసుకెళ్లి తడిసిన వడ్లని చూపించి బోరున విలపించారు. 'మా గోడు వినండి.. మమ్మల్ని కాపాడండి' అంటూ తహసీల్దార్ కాలు మొక్కుతూ మొరపెట్టుకున్నారు. ఇంకా నాలుగు రోజులైతే మళ్లీ నారు పోయాలి.. పాత ధాన్యమే అమ్మలేకపోతే కొత్త సాగు ఎలా మొదలెడతాం?' అని వాపోయారు. తడిసిన వడ్లు కొనకుంటే ఆత్మహత్యే శరణ్యమంటూ మహిళా రైతులు రోధించిన తీరు ప్రతి ఒక్కరిని కలిచివేసింది. పైసలు ఇచ్చిన వారికే కాంటాలు పెట్టారని వాపోయారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, లేదంటే తమకు ఆత్మహత్య చేసుకోవడం తప్ప మరో మార్గం లేదని విలపించారు.

# మొలకెత్తిన ధాన్యంతో రోడ్డెక్కిన రైతులు

- సూర్యాపేట జిల్లాలో ఆందోళన
- నెలలు గడుస్తున్నా కాంటా లేదు
- పురుగు మందు డబ్బాతో బైఠాయించిన సైదమ్మ



సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం బొల్లంపల్లి స్టేజీ వద్ద రహదారిపై రైతుల ధర్నా

అర్వపల్లి, మే 28 : నెలలు గడుస్తున్నా ధాన్యాన్ని కాంటా వేయడం లేదని, వర్షానికి ధాన్యం మొలకెత్తిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ రైతులు బుధవారం సూర్యాపేట జిల్లా అర్వపల్లి మండలం బొల్లంపల్లిలో 356వ జాతీయ రహదారిపై ఆందోళనకు దిగారు. స్థానిక పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలో నెల రోజులు దాటినా కాంటాలు వేయడం లేదని, కొనుగోలు చేసినా ట్యాబ్‌లో నమోదు చేయడం లేదని, ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదంటూ మండిపడ్డారు. ఇన్ని సమస్యలు ఎదుర్కొంటున్న తమకు చావే శరణ్యమంటూ మహిళా రైతు చింతల సైదమ్మ పురుగుల మందు డబ్బాతో నిరసనకు దిగింది. బస్తాకు మూడు కిలోలు కట్ చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. కేంద్రంలో 4 లారీలకు సరిపడా ధాన్యం తడిసి ముద్దయి మొలకలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. అధికారులకు ఫోన్ చేస్తే సరైన సమాధానం చెప్పడం లేదని వాపోతున్నారు. దాదాపు రెండు గంటలపాటు జాతీయ రహదారిపై బైఠాయించడంతో వాహనాలు పెద్ద సంఖ్యలో నిలిచిపోయాయి.

## కాంటా పెడ్తలేరని ధాన్యానికి నిప్పు



కొనుగోలు కేంద్రంలో కాంటా పెడ్తలేరని ఆగ్రహించిన ఓ రైతు తన ధాన్యానికి నిప్పు పెట్టాడు. ఈ ఘటన నిర్మల్ జిల్లా సోన్ మండలం ముక్తాపూర్(ముతాపూర్)లోని పీఏసీఎస్ కార్యాలయంలో బుధవారం చోటుచేసుకున్నది. మూతాపూర్‌కు చెందిన రైతు ఆదుముల్ల శ్రీధర్ 20 రోజుల క్రితం 200 బస్తాల వడ్లను తీసుకొచ్చాడు. అధికారులు తూకం వేయకుండా జాప్యం చేస్తున్నారు. దీంతో కడుపు మండి బుధవారం పీఏసీఎస్ కార్యాలయంలోనే ధాన్యానికి నిప్పు పెట్టాడు. -సోన్

## ధాన్యం లోడ్‌తో కలెక్టరేట్‌కు..



మిల్లర్ వడ్లు దించుకోకపోవడంతో బుధవారం ఓ రైతు నేరుగా ధాన్యం లోడ్‌తో ఉన్న ట్రాక్టర్‌ను జోగుళాంబ గద్వాల కలెక్టరేట్‌కు తీసుకు వచ్చి నిరసనకు దిగాడు. గట్టు మండలం తప్పెట్లమొర్సుకు చెందిన రైతు శ్రీనివాసులు ధాన్యాన్ని గట్టులోని కొనుగోలు కేంద్రానికి తరలించాడు. వారి సూచన మేరకు మాచర్లలోని మిల్లుకు తీసుకెళ్లాడు. మిల్లర్ నిరాకరించడంతో నేరుగా ట్రాక్టర్ లోడ్‌తో కలెక్టరేట్‌కు వెళ్లి నిరసన తెలిపాడు. - గద్వాల

# కాంగ్రెస్ పాలనలో గురుకులాల నిర్వీర్యం

- కేసీఆర్ హయాంలో రాష్ట్రంలోని పలు గురుకులాల అప్‌గ్రేడ్
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనలో డీగ్రేడ్ చేస్తున్నారు
- ఇంటర్మీడియట్ కళాశాలల్లో తరగతుల రద్దుకూ కుట్ర
- బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాసయాదవ్




హైదరాబాద్, మే 28 (నమస్తే తెలంగాణ): నాడు కేసీఆర్ ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుచేసిన గురుకులాలను.. నేడు ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పేరిట రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తున్నదని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాసయాదవ్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానన్న కుట్రలో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దుష్ట పన్నాగం పన్నిందని ఒక ప్రకటనలో విమర్శించారు. నాడు కేసీఆర్ హయాంలో గురుకులాలు అప్‌గ్రేడ్ అయితే.. రేవంత్ పాలనలో వాటిని డీగ్రేడ్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రస్తుతం గురుకులాల్లో కొనసాగుతున్న ఇంటర్ తరగతులను కూడా రద్దు చేసే కుట్రకు తెర తీశారని విమర్శించారు. కార్పొరేట్ కాలేజీల మనుగడ కోసమే గురుకులాలను మూసివేస్తున్నారని ధ్వజమెత్తారు. బడా కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి డబ్బులుంటాయని, ప్రపంచ అందాల పోటీలకు నిధులొస్తాయి కానీ.. పేదలు చదువుకునే గురుకులాలకు మాత్రం నిధులు ఉండవా? అని ప్రశ్నించారు. ఎస్సీ గురుకులాల్లో ఉన్న స్వీపర్లు, శానిటేషన్ సిబ్బందికి మంగళం పాడి.. విద్యార్థులతో సర్కార్ వెట్టిచాకిరీ చేయిస్తున్నదని ధ్వజమెత్తారు. కావాలనే గురుకులాల్లో అడ్మిషన్లు పడిపోయేలా కాంగ్రెస్ సర్కారు తప్పడు విధానాలు చేపడుతుందని దుయ్యబట్టారు. కమిషన్ల కోసమే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి రూ.2,400 కోట్ల అంచనాలు పెంచారని విమర్శించారు. గురుకుల స్కూళ్లకు ఎందుకు అద్దెలు చెల్లించడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురుకులాల సమస్యలు పరిష్కరించకపోతే బీఆర్‌ఎస్వీ ఆధ్వర్యంలో సెక్రటేరియట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగబాలు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల కోసం తిప్పలు

రామారెడ్డి మే 28: జీలుగ విత్తనాల కోసం రైతులకు తిప్పలు తప్పడంలేదు. రెండు రెట్లు ధర పెంచిన ప్రభుత్వం కావాల్సిన స్టాక్ అందుబాటులో ఉంచకపోవడంతో అన్నదాతలు అపసోపాలు పడుతున్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా రామారెడ్డి సొసైటీ ఎదుట జీలుగ విత్తనాల కోసం రైతులు బారులు తీరారు. ఉదయం నుంచి పడిగాపులు కాస్తుంటే ఒకటే బస్తా ఇస్తున్నారని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తంచేశారు.

మరిన్ని వార్తలు ntnews.com లో చూడగలరు

## వరద ఉధృతికి తెగిన రోడ్డు

ఏటూరునాగారం, మే 28: ములుగు జిల్లాలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి ఏటూరునాగారం మండలం దొడ్ల– కొండాయి మధ్యలోని జంపన్నవాగుపై తాత్కాలికంగా నిర్మించిన రోడ్డు కొట్టుకుపోయింది. దీంతో మల్యాల, కొండాయి, ఐలాపూర్‌కు రవాణా సౌకర్యం నిలిచింది.


**GOOD NEWS TO FARMERS**

భారత ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య ఎస్.ఓ. 2900 (ఇ), తేదీ: 24-10-2015 వ్యవసాయ సహకార మరియు రైతు సంక్షేమ శాఖ ప్రకారం మేము ఈ క్రింది తెలిపిన 100% నీటిలో కరిగిపోయే మిశ్రమ ఎరువులను ద్రవ/గుళికల రూపంలో దిగుమతి/తయారు చేసి, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సరఫరా చేయగలమని తెలియజేస్తున్నాము:

| S.No. | Type of Fertilizers | Nutrient Percentage |
|---|---|---|
| 1 | N:P:K | 19:19:19 |
| 2 | N:P:K | 00:00:50 |
| 3 | N:P:K:Mg:B | 15:05:30:2:0.02 |
| 4 | N:P:K | 24:24:16 |
| 5 | N:P:K | 15:08:35 |
| 6 | N:P:K | 13:40:13 |
| 7 | N:P:K:S | 16:00:09:19 |
| 8 | N:P:K | 10:05:30 |
| 9 | N:P:K | 28:28:00 |
| 10 | N:P:K:S | 9:27:18:7.5 |
| 11 | N:P:K | 20:20:20 |

పై ఎరువులు పంటల అభివృద్ధికి మరియు అధిక దిగుబడుల కొరకు సహకరించును.

**తయారు మరియు సరఫరా చేయువారు:**
**M/s. KISAN PLANTCARE PRIVATE LIMITED,** Plot No.46, Survey No.682 to 717, IP Dandu Malkapur, Chouttuppal Mandal, Dandu Malkapur Village, Dandumalkapur Industrial Park, Yadadri Bhuvanagiri Dist., Telangana - 508252. Email: kisanplantcare27@gmail.com, Cell: 7207892229.




**GOVERNMENT OF INDIA**
**MINISTRY OF LABOUR & EMPLOYMENT**
**DIRECTORATE GENERAL OF EMPLOYMENT**
**NATIONAL CAREER SERVICE CENTRE FOR SC/ST**
NSTI CAMPUS, VIDYANAGAR, HYDERABAD, TELANGANA-500007
e-mail:k.bhookya@gov.in. Ph: 040-27408555

**Advt. No. 01/2025- NOTIFICATION 2025-26**

The Office of Sub-Regional Employment Officer, National Career Service Centre for SC/ST, Hyderabad is invites applications from reputed institutions for imparting coaching/training to the SC/ST jobseekers in General English, General Awareness & Numerical Ability & Training in Shorthand & Typing on computer so as to equip them to compete in various examinations for vacancies of Group C and equivalent posts conduct by Staff Selection Commission and other recruiting agencies, under its Special Coaching Scheme for a period of twelve months. The coaching and training are to be held on six working days a week for three hours duration per day covering both the theoretical and practical aspects for 100 candidates (tentative strength) during 2025-26.
The selected training institute will be paid @ Rs.1,200/- per candidate per month and is likely to commence w.e.f. 01-07-2025. desirous institutions are advised to submit their application in the prescribed format given below. Application with all complete documents should reach this centre by registered post to the Sub-Regional Employment Officer or by email **(k.bhookya@gov.in)** latest by 15-06-2025. The undersigned reserves the right to change or alter any terms and conditions at any stage. For further guidelines you may log on to Ministry of Labour and Employment's Websites **www.labour.gov.in** and **www.ncs.gov.in**

**Sd/- Bhookya Kasim**
Sub-Regional Employment Officer
Cell No. 7905988309

**NATIONAL CAREER SERVICE CENTRES FOR SC/ST.......**
**APPLICATION FORMAT FOR THE APPLICANT INSTITUTION FOR IMPLEMENTATION OF SPECIAL COACHING SCHEME**

1. Name of the Training Institute:
2. Address of the Training Institute:
3. Contact No.
4. E-mail Address:
5. Status of the Training Institute:
6. Name of the Registering Authority:
7. Registration No.:
8. Date and Place of Registration:
9. PAN No.
10. Annual Turnover of last three years: 1. ........ 2. ........ 3. ........
11. Bank Details:
    a) Bank Name ............. b) Bank IFSC Code........... c) Bank Account No .............
12. NCS ID of the Training Centre
13. Work Experience Details: (i) in Education ...............................(ii) In training/ skill Dev and coaching For competitive exams. (Result proof thereof) .......................
14. Availability of infrastructure for Imparting Training to students i.e. Desktops/ printers/internet connectivity.............
15. Is the face recognition biometric system with geo tagging available in training institution for capturing the real time attendance of the candidates/ faculties/ staff? Yes/No
16. Availability of trained staff for Imparting Training to students For General English, General Awareness, Numerical Ability, Logical ability, Shorthand Typing, Computer Operations etc .............
17. Availability of trained counselor .............
18. Availability of industry interface for placements ............. (Proof of job fairs and placements thereof)
19. Accessibility for Disabled persons .............
20. Availability of Power Backups .............
21. Availability of Library facilities
22. Availability of parking, water and Sanitation Facilities
23. Total Area of the Training Institute setup.............
    (DOCUMENTRARY PROOFS COMPULSORILY ATTACHED AS PER DESCRIPTION SUBMITTED FOR LAST THREE YEARS)
    **Disclaimer: I hereby certify that, to the best of my knowledge, the provided information is true and accurate.**

**Signature and Seal**
(Training Institute)

## పబ్లిక్ నోటీసు

మేము అనగా గోద్రేజ్ ప్రాపర్టీస్ లిమిటెడ్., హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ మండలం నందు నివాస సముదాయాల అభివృద్ధి కోసం భూమి కొనుగోలు చేశామని యావత్ ప్రజానీకానికి తెలియజేస్తున్నాము. ప్రస్తుతం ఆ భూమి యందు అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు పొందే ప్రక్రియలో మరియు తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులటరీ అథారిటీ (TG RERA) లో రిజిస్ట్రేషన్ చేయటానికి కావలిసిన చర్యలు తీసుకొని ప్రక్రియలో ఉన్నాము.

కావున మా యొక్క ఈ ప్రాజెక్ట్ నందు అమ్మకము గురుంచి లేదా ఎటువంటి మార్కెటింగ్ సమాచారం గురుంచి అవైనా అడ్వర్టిస్మెంట్లు, ఏజెన్సీలు, ఛానల్ పార్టనర్లు లేదా వ్యక్తులు ముందుకొస్తే యావత్ ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని మరియు వాటి నుంచి దూరంగా ఉండాలని అభ్యర్థిస్తున్నాము. మేము ఏ ఏజెన్సీకి, మార్కెటింగ్ సంస్థకి లేదా ఛానల్ పార్టనర్కి ఎలాంటి అధికారం ఇవ్వలేదని దయచేసి గుర్తించవలసింది గా అభ్యర్థిస్తున్నాము.

మా యొక్క రెరా (RERA) రిజిస్ట్రేషన్ పూర్తయ్యే వరకు, ఈ యొక్క మా ప్రాజెక్టుకి సంబంధించిన ఎటువంటి మార్కెటింగ్ సమాచారం లేదా ప్రకటనల గురుంచి హెచ్చరికతో ఉండాలిసిందిగా మేము సలహా ఇస్తున్నాం. అలాంటి ఏజెంట్లతో ఎవరైనా ఈ ప్రాజెక్ట్ నందు అమ్మకం కొరకు ఒప్పొందం చేసుకుంటే, తద్వారా సంభవించే పరిణామాలు మరియు నష్టాలు వాళ్ళే బాధ్యత వహించాలిసి ఉంటుంది.

## ఉదయ్ జ్యూయలరీ ఇండస్ట్రీస్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: 2వ అంతస్తు, 3-6-307/1, 3-6-307/2, 3-6-308/1, హైదర్‌గూడ మెయిన్ రోడ్, సింపుల్ నేచురల్ సిస్టమ్స్, బషీర్‌బాగ్, హైదరాబాద్, తెలంగాణ-500004.
వెబ్‌సైట్: www.udayjewellery.com; CIN: L74900TG1999PLC080813

31 మార్చి 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరంకు సంబంధించి స్టాండ్‌అలోన్ ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాల సంగ్రహం (రూ.లక్షలలో)

| క్ర. సం. | వివరాలు | 31-03-2025తో ముగిసిన త్రైమాసికం | 31-03-2025తో ముగిసిన సంవత్సరం | 31-03-2024తో ముగిసిన త్రైమాసికం | 31-03-2024తో ముగిసిన సంవత్సరం |
|---|---|---|---|---|---|
| 1. | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 8,478.17 | 28,806.83 | 4195.54 | 17408.94 |
| 2. | కాలానికి నికర లాభం/ (నష్టం) (పన్ను, అసామాన్య మరియు/ లేదా అసాధారణ ఐటమ్‌లకు ముందు) | 149.30 | 1,468.39 | 33.06 | 1189.19 |
| 3. | పన్నుకు ముందు కాలానికి నికర లాభం/ (నష్టం) (అసామాన్య మరియు/ లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత) | 149.30 | 1,468.39 | 33.06 | 1189.19 |
| 4. | పన్నుకు తరువాత కాలానికి నికర లాభం/ (నష్టం) (అసామాన్య మరియు/లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత) | 102.74 | 1,086.64 | 6.15 | 871.31 |
| 5. | కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [కాలానికి లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగినది] | 102.74 | 1,086.64 | 6.15 | 871.31 |
| 6. | ఈక్విటీ వాటా మూలధనం | 2,292.19 | 2,292.19 | 2202.19 | 2202.19 |
| 7. | గత సంవత్సరానికి ఆడిట్‌చేసిన బ్యాలన్స్ షీట్‌లో చూపిన విధంగా ఇతర ఈక్విటీ (రివాల్యుయేషన్ రిజర్వు మినహా) | - | 8,299.77 | - | 5392.62 |
| 8. | షేర్‌కు ఎర్నింగ్స్ (కొనసాగుతున్న, నిలిపివేసిన కార్యకలాపాల కొరకు) – బేసిక్ : | 0.45 | 2.05 | 0.03 | 3.96 |
| | డైల్యూటెడ్: | 0.45 | 2.06 | 0.03 | 3.96 |

గమనిక:
1) ఈ ఆర్థిక ఫలితాలు సంబంధిత ఇంటిరిమ్ ఫైనాన్షియల్ ఇన్ఫర్మేషన్ నుండి సేకరించబడినది, అది కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద పేర్కొన్న విధంగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (Ind AS) యొక్క రికగ్నిషన్ మరియు మెసర్‌మెంట్ ప్రిన్సిపల్స్‌కు అనుగుణంగా, సవరించబడిన విధంగా, దాని క్రింద జారీచేసిన సంబంధిత నియమాలతో చదువబడే మరియు భారత దేశంలో సాధారణంగా అంగీకరించే ఇతర అకౌంటింగ్ ప్రిన్సిపల్స్ ప్రకారం తయారు చేయబడినవి. ఈ ఆర్థిక ఫలితాలు SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని అవశ్యకతలకు అనుగుణంగా మరియు వాటిలోని ప్రకటించు అవశ్యకతలను పాటిస్తూ తయారు చేయబడినవి. ముగిసిన సంవత్సరం మార్చి 31, 2025 కొరకు సదరు ఆర్థిక ఫలితాలు కంపెనీ యొక్క స్టాట్యుటరీ ఆడిటర్లచే ఆడిట్ చేయబడినవి.
2) కంపెనీ యొక్క చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ IND AS 108, 'ఆపరేటింగ్ సెగ్మెంట్' ద్వారా పేర్కొన్న విధంగా చీఫ్ ఆపరేటింగ్ డెసిషన్ మేకర్ (CODM)గా గుర్తించబడినారు. కంపెనీ ఒక సెగ్మెంట్‌లోనే ఆపరేట్ అవుతున్నది. ఆప్రకారం సెగ్మెంట్ సమాచారం విడిగా తెలుపబడలేదు.
3) పై స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే పరిశీలించబడినవి మరియు సిఫార్సు చేయబడినవి. తరువాత 28.05.2025న నిర్వహించిన వారి సంబంధిత సమావేశాలలో కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి. స్టాట్యుటరీ ఆడిటర్లు ఆడిట్ నిర్వహించారు మరియు ఆర్థిక ఫలితాలపై మార్పుచేయని అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు.
4) సంబంధిత గత సంవత్సరానికి సంఖ్యలు ప్రస్తుత ఫలితాలతో వాటిని పోల్చుటకు అవసరమైనచోట రీ-గ్రూప్ చేయబడినవి/ రీ-క్లాసిఫై చేయబడినవి.
5) త్రైమాసిక ముగింపు మార్చి 31, 2025 మరియు మార్చి 31, 2024 కొరకు సంఖ్యలు పూర్తి ఆర్థిక సంవత్సరం యొక్క ఆడిట్ చేయబడిన సంఖ్యల మధ్య బ్యాలన్సింగ్ సంఖ్యలు మరియు 31.12.2024 మరియు 31.12.2023పై ముగిసిన తొమ్మిది నెలల కాలానికి ప్రచురించబడిన సంఖ్యలు.

డైరెక్టర్ల బోర్డు తరపున
సంజయ్ కుమార్ సంఘి
డైరెక్టర్
DIN : 00629693

హైదరాబాద్
తేది: 28-05-2025

## నర్బద జెమ్స్ అండ్ జ్యూయలరీ లిమిటెడ్

1వ అంతస్తు, 3-6-307/1, 3-6-307/2, 3-6-308/1, హైదర్‌గూడ మెయిన్ రోడ్, బికనూర్‌వాలా ఎదురుగా, బషీర్‌బాగ్, హైదరాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500004.
ఫోన్: +91-40-4850411, E-మెయిల్: comsec@narbadajewellery.com
వెబ్‌సైట్: www.narbadajewellery.com; CIN: L01222TG1992PLC014173

31 మార్చి 2025తో ముగిసిన త్రైమాసికం మరియు సంవత్సరంకు సంబంధించి స్టాండ్‌అలోన్ ఆడిట్ చేసిన ఆర్థిక ఫలితాల సంగ్రహం (రూ.లక్షలలో)

| క్ర. సం. | వివరాలు | 31-03-2025తో ముగిసిన త్రైమాసికం | 31-03-2025తో ముగిసిన సంవత్సరం | 31-03-2024తో ముగిసిన త్రైమాసికం | 31-03-2024తో ముగిసిన సంవత్సరం |
|---|---|---|---|---|---|
| 1. | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 2180.77 | 8563.52 | 928.24 | 8462.07 |
| 2. | కాలానికి నికర లాభం/ (నష్టం) (పన్ను, అసామాన్య మరియు/ లేదా అసాధారణ ఐటమ్‌లకు ముందు) | 115.11 | 663.34 | (303.39) | 688.30 |
| 3. | పన్నుకు ముందు కాలానికి నికర లాభం/ (నష్టం) (అసామాన్య మరియు/ లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత) | 115.11 | 663.34 | (303.39) | 688.30 |
| 4. | పన్నుకు తరువాత కాలానికి నికర లాభం/ (నష్టం) (అసామాన్య మరియు/లేదా అసాధారణ ఐటమ్‌ల తరువాత) | 78.25 | 488.76 | (233.53) | 508.48 |
| 5. | కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం [కాలానికి లాభం/ (నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగినది] | 78.25 | 488.76 | (233.53) | 508.48 |
| 6. | ఈక్విటీ వాటా మూలధనం | 2,115.73 | 2,115.73 | 2115.73 | 2115.73 |
| 7. | గత సంవత్సరానికి ఆడిట్‌చేసిన బ్యాలన్స్ షీట్‌లో చూపిన విధంగా ఇతర ఈక్విటీ (రివాల్యుయేషన్ రిజర్వు మినహా) | - | 3,334.99 | - | 2845.40 |
| 8. | షేర్‌కు ఎర్నింగ్స్ (కొనసాగుతున్న, నిలిపివేసిన కార్యకలాపాల కొరకు) – బేసిక్ : | 0.37 | 2.31 | (1.10) | 2.40 |
| | డైల్యూటెడ్: | 0.37 | 2.31 | (1.10) | 2.40 |

గమనిక:
1) ఈ ఆర్థిక ఫలితాలు సంబంధిత ఇంటిరిమ్ ఫైనాన్షియల్ ఇన్ఫర్మేషన్ నుండి సేకరించబడినది, అది కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద పేర్కొన్న విధంగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (Ind AS) యొక్క రికగ్నిషన్ మరియు మెసర్‌మెంట్ ప్రిన్సిపల్స్‌కు అనుగుణంగా, సవరించబడిన విధంగా, దాని క్రింద జారీచేసిన సంబంధిత నియమాలతో చదువబడే మరియు భారత దేశంలో సాధారణంగా అంగీకరించే ఇతర అకౌంటింగ్ ప్రిన్సిపల్స్ ప్రకారం తయారు చేయబడినవి. ఈ ఆర్థిక ఫలితాలు SEBI (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని అవశ్యకతలకు అనుగుణంగా మరియు వాటిలోని ప్రకటించు అవశ్యకతలను పాటిస్తూ తయారు చేయబడినవి. ముగిసిన సంవత్సరం మార్చి 31, 2025 కొరకు సదరు ఆర్థిక ఫలితాలు కంపెనీ యొక్క స్టాట్యుటరీ ఆడిటర్లచే ఆడిట్ చేయబడినవి.
2) కంపెనీ యొక్క చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ IND AS 108, 'ఆపరేటింగ్ సెగ్మెంట్' ద్వారా పేర్కొన్న విధంగా చీఫ్ ఆపరేటింగ్ డెసిషన్ మేకర్ (CODM)గా గుర్తించబడినారు. కంపెనీ ఒక సెగ్మెంట్‌లోనే ఆపరేట్ అవుతున్నది. ఆప్రకారం సెగ్మెంట్ సమాచారం విడిగా తెలుపబడలేదు.
3) పై స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే పరిశీలించబడినవి మరియు సిఫార్సు చేయబడినవి. తరువాత 28.05.2025న నిర్వహించిన వారి సంబంధిత సమావేశాలలో కంపెనీ యొక్క డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి. స్టాట్యుటరీ ఆడిటర్లు ఆడిట్ నిర్వహించారు మరియు ఆర్థిక ఫలితాలపై మార్పుచేయని అభిప్రాయాన్ని వ్యక్తంచేసారు.
4) సంబంధిత గత సంవత్సరానికి సంఖ్యలు ప్రస్తుత ఫలితాలతో వాటిని పోల్చుటకు అవసరమైనచోట రీ-గ్రూప్ చేయబడినవి/ రీ-క్లాసిఫై చేయబడినవి.
5) త్రైమాసిక ముగింపు మార్చి 31, 2025 మరియు మార్చి 31, 2024 కొరకు సంఖ్యలు పూర్తి ఆర్థిక సంవత్సరం యొక్క ఆడిట్ చేయబడిన సంఖ్యల మధ్య బ్యాలన్సింగ్ సంఖ్యలు మరియు 31.12.2024 మరియు 31.12.2023పై ముగిసిన తొమ్మిది నెలల కాలానికి ప్రచురించబడిన సంఖ్యలు.

డైరెక్టర్ల బోర్డు తరపున
సంజయ్ కుమార్ సంఘి
మేనేజింగ్ డైరెక్టర్
DIN : 00629693

హైదరాబాద్
తేది: 28-05-2025